B9 NEWS
నిజం - మా ఇజం

మన..
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 271 | శుక్రవారం | 30-10-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



‘పానీ’

“పానీ” పేరుతో ప్రత్యేక యాప్‌ను ఆవిష్కరించిన జలమండలి

హైదరాబాద్‌లో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేలా జలమండలి చర్యలు చేపట్టింది. నగరపౌరుల్ని భాగస్వామ్యం చేస్తూ సరికొత్త ఉద్యమానికి జలమండలి శ్రీకారం చుట్టింది. “పానీ” యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి సరికొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. నగర పౌరులను వాటర్ వారియర్స్‌గా ఆ ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ ‘PAANI’ పేరుతో ప్రత్యేక యాప్‌ను విడుదల చేసింది. హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, జలమండలి కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డితో కలిసి పానీ యాప్‌ను ఆవిష్కరించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు తాగునీటి ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించేలా జలమండలి యాప్‌ను తీర్చిదిద్దింది. నీటిని వృథా చేసే వారిపై ఫిర్యాదు చేయడంతో పాటు వీడియోలు, ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా నేరుగా సంబంధిత యజమానికి తన నల్లా బిల్లులో జరిమానాలను విధించనుంది.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తుంది



తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దిల్లీలో జరిగిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సులో పాల్గొన్నారు.



2

మన ప్రజాపక్షం,ఢిల్లీ

కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాల దిశగానే తెలంగాణ సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని కేంద్రం నిర్దేశించుకుందని, 30 ట్రిలియన్ డాలర్లలో 10 శాతాన్ని తెలంగాణ కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దిల్లీలో తాజ్ ప్యాలెస్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై పెట్టుబడిదారులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రెండు కొత్త విమానాశ్రయాలను కేంద్రం మంజూరు చేసిందని వివరించారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఆర్ఆర్ఆర్ తెలంగాణ గేమ్ ఛేంజర్

దేశంలో, హైదరాబాద్‌లో ఏరోస్పేస్ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బీజం వేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టారని పునరుద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పీవీ తెలంగాణ వ్యక్తి



అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు..

కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ 2
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన
- రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం
- కొండా దంపతులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్

బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపాం

టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

2

పాల్గొంటే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హత..

యూపీ యోగి సర్కార్ నిర్ణయంపై ప్రతిపక్షాల ఫైర్

- యూపీలో ప్రభుత్వ ఉద్యోగాల వెరిఫికేషన్‌కు కొత్త నిబంధనలు
- హింసాత్మక అధికార మార్పిడి నిరసనలపై కఠిన వైఖరి
- రాజకీయ సిద్ధాంతాలే అనర్హతకు కారణం కావని వెల్లడి
- ఎఫ్ఐఆర్ నమోదైతేనే ఉద్యోగం నిరాకరించరని స్పష్టీకరణ
- పోలీసుల వెరిఫికేషన్ నివేదికకు 30 రోజుల గడువు



2

మన ప్రజాపక్షం,ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల వెరిఫికేషన్ విషయంలో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. హింసాత్మక మార్గాల్లో అధికార మార్పిడి లక్ష్యంగా పనిచేసే సంస్థల్లో

క్షమాపణలు చెప్పాల్సిందే

- గతంలో కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సురేఖ
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే సరిపోదన్న ప్రవీణ్ కుమార్
- టామ్‌కామ్ సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్



ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తప్పవు

టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

బిల్లుల కోసం చావడానికి కూడా సిద్ధమేనన్న అనిరుధ్ రెడ్డి

అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్న మహేశ్ గౌడ్

నిధుల కొరత రాష్ట్రవ్యాప్తంగా ఉందన్న పీసీసీ చీఫ్

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

సొంత పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఈ వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీకి అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనిరుధ్ రెడ్డికి





చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

- కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్
- అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ
- కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

మల్లన్నసాగర్ కూల్చాలని కుట్ర చేస్తున్నారా?

వెంటనే బ్లాస్టింగ్ ఆపండి : హరీశ్‌రావు

మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్ట సమీపంలో బ్లాస్టింగ్‌లు చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తక్షణమే బ్లాస్టింగ్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



మన ప్రజాపక్షం,సిద్దిపేట

మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్టకు సమీపంలో అనుమతులు లేకుండా బ్లాస్టింగ్‌లు చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. పేలుళ్లతో కట్టకు ప్రకంపనలు వస్తున్నాయని, సమీపంలోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. తక్షణమే బ్లాస్టింగ్‌లను నిలిపివేసి, కట్ట భద్రతపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిప్పారం గ్రామం వద్ద మల్లన్నసాగర్ కట్టను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వంటేరు

ఆ 550 ఎకరాలు తెలంగాణ ప్రభుత్వానివే

మియాపూర్ భూముల కేసులో సుప్రీం తీర్పు

మియాపూర్‌లో 550 ఎకరాల భూముల వివాదంపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించుకుంది.



మన ప్రజాపక్షం,హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వే నెంబర్ 100,101ల భూ వివాదంపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. ఈ రెండు సర్వే నెంబర్లలో 550ఎకరాల భూమి తమదంటూ కొందరు గతంలో ఆక్రమించే ప్రయత్నం చేశారు. అయితే 2003లో హైకోర్టు

All are Continues Second Page

అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు..

మొదటి పేజీ తరువాయి

మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై బీఆర్ఎస్ నాయకత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

త్వరలోనే నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని సూచించారు."జడ్చర్లలో నేను చస్తేనే బిల్లులు వస్తాయంటే... నియోజకవర్గ అభివృద్ధి కోసం చనిపోవడానికైనా సిద్ధం" అని అనిరుధ్ రెడ్డి ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సొంత ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఉన్న ఈ వ్యాఖ్యలను పార్టీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. ఈ వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ స్పందిస్తూ... నిధుల కొరత ఒక్క జడ్చర్లలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉందని, ఇలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఈ అంశాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని తెలిపారు.నవంబర్ 1న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ ర్యాలీకి కార్యకర్తలను తరలించేందుకు ప్రత్యేక రైళ్ల కోసం దరఖాస్తు చేస్తే, దక్షిణ మధ్య రైల్వే సాకులు చెప్పి తిరస్కరిస్తోందని మహేశ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పేరు చెబితేనే బీజేపీ వణికిపోతోందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ నుంచి కార్యకర్తలను ఢిల్లీకి తీసుకెళ్లి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

మొదటి పేజీ తరువాయి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు.ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు.కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

పాల్గొంటే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హత..

మొదటి పేజీ తరువాయి

సభ్యులుగా ఉండటం, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం ఉద్యోగానికి అనర్హతగా మారవచ్చని స్పష్టం చేసింది. అయితే రాజకీయ సిద్ధాంతాలు వేరుగా ఉన్నాయనే కారణంతోనే ఉద్యోగం నిరాకరించరాదని కూడా పేర్కొంది. ఈ నిర్ణయంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ విమర్శలు చేశాయి.

కొత్త నిబంధనల్లో ఏముంది?

రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో పాటు ప్రభుత్వ సంస్థలు, మండళ్లు, స్థానిక సంస్థల్లో నేరుగా నియామకాలు పొందే అభ్యర్థులకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయి. హింసాత్మక పద్ధతుల్లో ప్రస్తుత వ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్న సంస్థల్లో సభ్యత్వం ఉండటం లేదా అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం అనర్హతకు కారణం కావచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అభ్యర్థికి 21 ఏళ్ల నిండిన తర్వాత, వెరిఫికేషన్‌కు ముందు మూడేళ్ల వ్యవధిలో ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తేలితే, ఆ వ్యక్తి ఇంకా వాటిలో చురుగ్గా ఉన్నట్లు పరిగణించే అవకాశం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో అతడి ప్రవర్తనలో సానుకూల మార్పు వచ్చినట్లు ఆధారాలు ఉంటే ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించవచ్చు.కేవలం ఎఫ్ఐఆర్ నమోదైనంత మాత్రాన లేదా దర్యాప్తు కొనసాగుతున్నంత మాత్రాన అభ్యర్థిని ఉద్యోగానికి అనర్హుడిగా ప్రకటించరాదు. కేసుల్లో నిర్దోషిగా తేలినవారు, రాజీ ద్వారా పరిష్కారమైన కేసులు ఉన్నవారు, బాలల న్యాయ చట్టం పరిధిలోకి వచ్చే అంశాలు ఉన్నవారికి కూడా ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు

ఈ ఉత్తర్వులను సమాజ్‌వాదీ పార్టీ నేత ఉదయ్‌వీర్ బ్రిటిష్ పాలన కాలం నాటి విధానాలతో పోల్చారు. స్వతంత్ర భారతదేశంలో నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఎన్నికల ద్వారా అధికార మార్పిడి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని అన్నారు.కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ ఈ నిర్ణయాన్ని అతిగా ఉందని విమర్శించారు. ఇలాంటి అంశాల్లో ప్రభుత్వమే న్యాయనిర్ణేతగా వ్యవహరించడం సరైంది కాదని వ్యాఖ్యానించారు.

వెరిఫికేషన్‌కు 30 రోజుల గడువు

పోలీసులు, స్థానిక నిఘా విభాగం (ఎల్ఐయూ) అభ్యర్థుల క్యారెక్టర్ వెరిఫికేషన్ నివేదికలను అభ్యర్థన అందిన 30 రోజుల్లోగా నియామక అధికారులకు సమర్పించాలి. నివేదిక ఆలస్యమైనంత మాత్రాన నియామక పత్రం ఇవ్వడం ఆపాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. అవసరమైన పత్రాలు, స్వీయ ధ్రువీకరణ తీసుకున్న తర్వాత తాత్కాలిక నియామక పత్రం ఇవ్వవచ్చు.వెరిఫికేషన్‌లో అభ్యర్థి అనర్హుడిగా తేలినా, తప్పుడు సమాచారం ఇచ్చినా నియామకాన్ని రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ప్రతికూల నివేదిక వచ్చిన సందర్భంలో అభ్యర్థి తన వాదనను ఆన్‌లైన్‌లో లేదా నేరుగా అధికారుల ముందు వినిపించే అవకాశం కల్పించాలి. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారికి మళ్లీ క్యారెక్టర్ వెరిఫికేషన్ తప్పనిసరి కాదని ఉత్తర్వులు స్పష్టం చేశాయి. అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ మార్గదర్శకాలు జారీ చేసినట్లు సమాచారం.

ఆ 550 ఎకరాలు తెలంగాణ ప్రభుత్వానివే

మొదటి పేజీ తరువాయి

తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను ఇవాళ న్యాయస్థానం కొట్టివేసింది. 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమి పరిరక్షణకు చూపిన ప్రత్యేక చొరవను కోర్టు అభినందించింది.

ఇదీ కేసు నేపథ్యం

వాస్తవానికి మియాపూర్ భూములకు సంబంధించి, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ తీసుకున్న నిర్ణయాన్ని 2003లోనే ఉమ్మడి హైకోర్టు సమర్థించింది. ఈ భూములను జాగీర్దార్ కైసరుద్దీన్ చట్టబద్ధమైన వారసులైన అమీరున్నిషా ,ఇతరుల నుండి చట్టబద్ధంగా పొందామని, తమ ఇర్రివోకబుల్ జీపీఏ, సనద్ హక్కులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని అప్పీల్ పిటిషన్ వేసిన పార్థసారధి, సువిశాల్ జైన్‌లు కోర్టును అభ్యర్థించారు.రిజిస్టర్డ్ పత్రాలను రద్దు చేసే అధికారం శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనలపై ప్రభుత్వ న్యాయవాదులు కూడా సుదీర్ఘ వాదనలు వినిపించారు. జాగీర్దార్ కైసరుద్దీన్‌కు అప్పట్లోనే పరిహారం చెల్లించినందున ఈ భూములపై ??ఎటువంటి హక్కులను క్లెయిమ్ చేసే అవకాశం వారసులుగా చెబుతున్న వారికి లేదని స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం కోట్లాది రూపాయల విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా కోర్టు అనుమతించబోదని, ఇటువంటి విషయాల్లో కోర్టు మౌనంగా ఉండలేదని పేర్కొంది.

బ్యాలెట్ ద్వారా బీజేపీకి బుల్లెట్ దింపాం

మొదటి పేజీ తరువాయి

"ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసి, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న నాగ్‌పూర్‌లలో బీజేపీ ఓటమిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నాగ్‌పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి, బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేపై 3,271 ఓట్ల తేడాతో విజయం సాధించారని మహేశ్ గౌడ్ గుర్తుచేశారు. బీజేపీకి కంచుకోటలాంటి, కేంద్ర మంత్రి గడ్కరీ, ఫడ్నవీస్ వంటి నేతలు ప్రచారం చేసిన నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలవడం సాధారణ విషయం కాదన్నారు. ఇది బీజేపీ సిద్ధాంతాన్ని అక్కడి విద్యావంతులు, యువత తిరస్కరించడానికి నిదర్శనమని పేర్కొన్నారు.వారణాసిలో ఓటమి మోదీ పాలనపై ప్రజా వ్యతిరేకతను సూచిస్తోందని, ఈ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మోదీ తన వైఫల్యాలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. ధైర్యముంటే ఈ ఫలితాలపై మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని, గత 12 ఏళ్లుగా ఒక్క మీడియా సమావేశం కూడా నిర్వహించని ప్రధాని కేవలం ట్వీట్లకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వ వ్యతిరేకత అనే బీజేపీ, వారణాసిలో ఓటమిని ఎందుకు మోదీకి వ్యతిరేకంగా చూడదని ప్రశ్నించారు.లక్నో నుంచి పట్నా వరకు బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సొంత ప్రాంతమైన గోరఖ్‌పూర్‌లో కేవలం 307 ఓట్ల మెజారిటీతో గెలవడమే దీనికి నిదర్శనమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మూడంకెల సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీయేతర శక్తులకు ప్రజా మద్దతు పెరుగుతోందని, ఆయనే తదుపరి ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం'ను నిరసిస్తూ నవంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన చేపట్టనున్నామని, జాబితా నుంచి తొలగించిన 13.3 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

క్షమాపణలు చెప్పాల్సిందే

మొదటి పేజీ తరువాయి

కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్‌పై తన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవి కావని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ తాజాగా చేసిన ప్రకటనపై ప్రవీణ్ కుమార్ స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమని, ఆమె మాటలు తెలంగాణ మహిళల, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపించారు. కేటీఆర్ పెద్ద మనసుతో కోర్టుకు వెళ్లారని, వాస్తవానికి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.ఇదే సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జర్మనీలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 4.10 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు.ఉచితంగా ఇవ్వాల్సిన అవకాశాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా, టామ్‌కామ్ పేరుతో కాకుండా 'ఫెయిర్ ట్రీట్' అనే ప్రైవేట్ సంస్థ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 200 మంది నుంచి డబ్బులు వసూలు చేసి, 10 మందిని కూడా జర్మనీకి పంపలేదని అన్నారు. మెకాట్రానిక్స్ ఉద్యోగం అని చెప్పి పంపిన ఓ యువకుడికి అక్కడ కత్తి ఇచ్చి బీఫ్, మటన్ కోయమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఇలాగే పంపిస్తారా? అని ప్రశ్నించారు.

'పానీ'

"పానీ" పేరుతో ప్రత్యేక యాప్‌ను

ఆవిష్కరించిన జలమండలి

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఇళ్లు, అపార్ట్‌మెంట్ లో ఇంకుడుగుంతలు ఉండాలి

నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే యాప్‌ను తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమాజం బాగుండాలనుకునే ప్రతివ్యక్తి నీటి వృథాను అరికట్టాలన్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడినప్పుడు వరదా జలసంరక్షణ చేయట్లేదన్నారు. నీటిని దుర్వినియోగం చేసిన వారికి జరిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు. భూగర్భజలాలు పెంచుకునే అవసరం, బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

'సేవ్ వాటర్ వాలంటీర్'కు సీఎంతో బ్రేక్‌ఫాస్ట్!

ప్రతి పౌరుడు 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకునేందుకు జలమండలి అవకాశం కల్పించినట్లు పొన్నం ప్రభాకర్? అన్నారు. బాగా పనిచేసిన వాలంటీర్‌కు సీఎంతో బ్రేక్‌ఫాస్ట్ లేదా లంచ్ మీట్ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి రోజుకు 100 ఎంజీడీ నీళ్ల లోటు ఉందని, వివిధ జలాశయాల నుంచి 60 ఎంజీడీల నీళ్లను సర్దుబాటు చేస్తున్నామన్నామని జలమండలి తెలిపింది. సరఫరాలో కేవలం 40 ఎంజీడీల నీళ్ల లోటు మాత్రమే ఉందని తెలిపారు. నీళ్లను వృథా చేయొద్దని హైదరాబాద్ ప్రజలను కోరుతున్నామన్నారు. 'PAANI' యాప్ ద్వారా పౌరులు స్వచ్ఛందంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. నీటిని వృథా చేసిన వారికి జరిమానా విధిస్తామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. నీరు పొదుపుగా వాడుకోవటంపై ప్రజల్లో అందరూ అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది

మొదటి పేజీ తరువాయి

కావటం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఆర్ఆర్ఆర్ నిర్మిస్తామని కేంద్రం ఇప్పటికే హామీ ఇచ్చిందని, అది హైదరాబాద్?కు మరో గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యానికి అంతా కలిసి పనిచేయాలి

అన్ని రాష్ట్రాలు కలిసివస్తేనే దేశ ఎగుమతులు పెరుగుతాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. తెలంగాణ నిర్దేశించుకున్న మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని అభినందించిన కేంద్రమంత్రి బలంగా కృషి చేస్తే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి భారతీయులంతా కలిసి పని చేయాలని ఈ సూత్రాన్నే ప్రధాని మోదీ తమకు సూచించారని పీయూష్ గోయల్ వెల్లడించారు.



ప్రధాని మోదీ మాకు ఇచ్చిన మార్గదర్శకత్వం ఇప్పటికీ తన మదిలో మెదులుతూనే ఉందన్నారు. పెట్టుబడుల సాధనలో ముందు వరుసలో ఉంది కొత్త రాష్ట్రమైనా పెట్టుబడుల సాధనలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని భారత్ బయోటెక్ సీఎండీ సుచిత్ర ఎల్లా అన్నారు.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కర్టెన్‌రైజర్ సమావేశంలో మాట్లాడిన ఆమె పెట్టుబడుల సాధన కోసం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్న ఆమె హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ నుంచే కరోనా టీకా కోవాగ్జిన్ వచ్చిందని గుర్తుచేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లోనూ..హైదరాబాద్ తనదైన ముద్ర వేస్తోందని చెప్పారు. ఎయిర్‌క్రాఫ్ట్, స్పేర్‌పార్ట్స్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి హైదరాబాద్‌లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు శక్తిమంతమైన వేదిక కానుందన్న ఆమె తెలంగాణ, హైదరాబాద్‌లో వ్యాపార అవకాశాల్లో నిరుత్సాహం అనేది ఉండదన్నారు.

మల్లన్నసాగర్ కూల్చాలని కుట్ర చేస్తున్నారా?

మొదటి పేజీ తరువాయి


యాదవరెడ్డి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు వంటేరు ప్రతాపరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పైప్‌లైన్ల పనుల కోసం జిలిటెన్ స్టిక్స్‌తో బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని, ఇందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అనుమతులు తీసుకోవాలని హరీశ్‌రావు అన్నారు. నిబంధనల ప్రకారం కట్టకు 400 మీటర్ల దూరంలో పేలుళ్లు జరపాల్సి ఉండగా, 200 మీటర్ల దూరంలోనే జరుగుతున్నాయని మండిపడ్డారు. రాత్రివేళల్లో బ్లాస్టింగ్‌లతో స్థానికులకు నిద్ర ఉండటం లేదని, ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఇళ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

రైతులతో కలిసి ఉద్యమిస్తాం

మల్లన్నసాగర్ భూసేకరణలో అసైన్డ్ భూముల రైతులకు తక్కువగా, పట్టా భూముల రైతులకు ఎక్కువగా పరిహారం ఇచ్చి అన్యాయం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సమీక్షించి న్యాయం చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.తిప్పారం గ్రామం వద్ద పైప్‌లైన్ల పనుల కోసం జరుగుతున్న బ్లాస్టింగ్‌లతో ఇళ్లు దెబ్బతిన్నాయని, మల్లన్నసాగర్ కట్టకూ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సర్పంచ్?తో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు దెబ్బతిన్నవారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.



నాగల్ కర్నూల్ లో

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు
- రెవెన్యూ శాఖ అధికారులకు ముడుపులు ముట్టినట్టేనా?
- పేరు ఒకరిది...సంతకం వేరొకరిది... అమ్ముతున్నది ఇంకొకరు
- రూ.20లది రూ.50...రూ.50లది రూ.250....
- ఎక్కువ రేట్లకు అమ్ముతూ... సామాన్యుల జేబుకు చిల్లు పెడుతున్న వైనం
- 1899 స్టాంప్స్ చట్టం, 1908 రిజిస్ట్రేషన్ చట్టం వీరికి వర్తించదా?
- జి.ఓ నెం. 52 రెవెన్యూ (స్టాంప్స్) ఏం చెబుతుంది?

చెల్లని బాండ్ పేపర్ల వ్యవహారం

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో లైసెన్స్ స్టాంప్ వెండర్లు కొందరు చెల్లని బాండ్ పేపర్లు అమ్ముతూ అమాయక ప్రజలను మోసం చేస్తునట్టు కొందరు పట్టణ ప్రముఖులు ఆరోపిస్తున్నారు.

ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొందరు లైసెన్స్ స్టాంప్ వెండర్లు చెల్లని బాండ్ పేపర్లను అమ్ముతున్నట్టు కొందరు పట్టణ ప్రముఖులు గుర్తించి నాగర్ కర్నూల్ సబ్ రిజిస్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సబ్ రిజిస్టర్ కు కొందరు పట్టణంలోని ప్రముఖులు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా, సబ్ రిజిస్టర్ వాటికి సంబందించిన ఆధారాలు కూడా జతపరచమని చెప్పగా ఆ ఫిర్యాదుదారులు సాక్షాలతో సహా ఆధారాలు సమర్పించినప్పటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.

రెవెన్యూ శాఖ అధికారులకు ముడుపులు ముట్టినట్టేనా?

అయితే ఈ వ్యవహారంపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే రెవెన్యూ శాఖ అధికారులు ఈ తతంగం మొత్తం దాచిపెట్టడానికి ముడుపులు ఏమైనా తీసుకున్నారా? అని ఫిర్యాదుదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ శాఖ అధికారులకు ముడుపులు ముట్టినట్టేనా?

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సౌజన్య పేరుతో గల రెవెన్యూ బాండ్ పేపర్లను రామకృష్ణ జిరాక్స్ సెంటర్ వారు అందులో పని చేసే ఓ అమ్మాయితో సంతకం చేయిస్తూ బాండ్ పేపర్లను అమ్ముతున్నట్టు తెలిసింది. అయితే లైసెన్సుదు స్టాంప్ వెండర్ మాత్రం సౌజన్య పేరు మీద ఉన్నట్టు సమాచారం. దాదాపు మూడు సంవత్సరాల క్రితం సౌజన్య ఢిల్లీలో స్థిరపడినట్లు తెలుస్తుంది. ఢిల్లీలో స్థిరపడిన స్టాంపు వెల్డర్ సౌజన్య పేరు మీద గల బాండ్ పేపర్లను రామకృష్ణ జిరాక్స్ సెంటర్ వారు వేరొకరితో సంతకం చేయిస్తూ అమ్ముతున్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. బాండ్ పేపర్ పై పేరు మాత్రం సౌజన్యది... సంతకం రామకృష్ణ జిరాక్స్ సెంటర్లో పనిచేసే అమ్మాయితో చేయిస్తూ... అమ్మకం దారు మాత్రం రామకృష్ణ జిరాక్స్ సెంటర్ వారు.అదేవిధంగా పార్వతిభాయి పేరుగల లైసెన్సుదు స్టాంప్ వెండర్ యొక్క భర్త ఆమె సంతకం పెడుతూ బాండ్ పేపర్లు నేరుగా అమ్ముతుండటం విశేషం. లైసెన్స్ మాత్రం భార్య పేరు మీద ఉంటుంది. భార్య సంతకం మాత్రం ఆమె భర్త అయినటువంటి రాజశేఖర్ చేస్తుండటం కొసమెరుపు.ఇంకొక లైసెన్సుదు స్టాంప్ వెండర్ అయినటువంటి మురళీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద తన బుక్ స్టోర్ నందు బాండ్ పేపర్లు ఆన్లైన్ చేయకుండా మ్యానువల్ గా చేతితో వ్రాసి ఇస్తున్నట్టు సమాచారం. అదేవిధంగా రూ. 20లు గల బాండ్ పేపర్ ను రూ. 50లకు అమ్ముతూ అంతే రూ.30 లు అదనంగా అమ్ముతూ ప్రజల జేబులు గుండి కొడుతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

రూ.20లది రూ.50...రూ.50లది రూ.250..

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మొత్తంగా 17 మంది లైసెన్సుదు స్టాంప్ వెండర్లు ఉండగా ప్రతి ఒక్కరు కూడా 20 రూపాయల విలువ గల బాండ్ పేపర్ ను 50 రూపాయలకు అమ్ముతూ అదే విధంగా 50 రూపాయల విలువ గల బాండ్ పేపర్ ను 250 రూపాయలకు అమ్ముతూ అమాయక ప్రజల జేబుకు చిల్లు పెడుతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇలా బాండ్ పేపర్ల పై ఉన్న విలువ కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

1899 స్టాంప్స్ చట్టం,
1908 రిజిస్ట్రేషన్ చట్టం వీరికి వర్తించదా?

రెవెన్యూ స్టాంప్స్ చట్టం 1899 మరియు రిజిస్ట్రేషన్ చట్టం1908 ప్రకారం బాండ్ పేపర్ల విలువ ఉన్న దాని కంటే ఎక్కువ మొత్తంలో అమ్మేవారి లైసెన్సులు చట్టం ప్రకారం రద్దు చేయవలసి ఉంటుంది. అయితే ఈ చట్టాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లైసెన్సుదు స్టాంప్ వెండర్లకు వర్తించవా అని ఫిర్యాదుదారులు ప్రశ్నిస్తున్నారు?

బాలల భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో గురువారం నాడు తాడూర్ మండల కేంద్రంలోని కేజిబివి పాఠశాల నందు సురక్షిత్ బచ్పన్ అభియాన్ –ఏ పాన్ ఇండియా స్కూల్ అవగాహన క్యాంపెయిన్ గురించి విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ సురక్షిత్ బచ్పన్ అభియాన్ అనేది భారతదేశంలో పిల్లల రక్షణ, హక్కులు మరియు వారి భద్రతను పెంపొందించడం కోసం ఉద్దేశించిన ఒక



ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న బాల బాలికలు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్ళి చదువుకోవాలి అన్నారు. చిన్న పిల్లలపై జరిగే లైంగిక దాడులు, వేధింపులను అడ్డుకోవడం కోసం ఏర్పాటైన పోక్సో చట్టంపై పాఠశాలల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశ్యం అన్నారు. ప్రతి బిడ్డకు స్వేచ్ఛగా చదువుకునే, ఆడుకునే సురక్షితమైన వాతావరణాన్ని అందించడం. పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలల రక్షణకు సంబంధించిన పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య గవర్నమెంట్ లాయర్, శ్రీశైలం గౌడ్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



లింగాల అభివృద్ధికి మరో అడుగు.. నూతన దుకాణ భవనాలు ప్రారంభం

లింగాల,మనం ప్రజాపక్షం:

పట్టణ కేంద్రం అభివృద్ధిలో భాగంగా లింగాల గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా నిర్మించిన దుకాణ భవనాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగినేని శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన దుకాణ భవనాలు స్థానిక వ్యాపారులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రస్తుత ఎండల తీవ్రత, వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో పంటలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలపై రాజకీయ విమర్శలు వస్తున్న నేపథ్యంలో, ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవద్దని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.రైతులకు మద్దతు, మహిళల ఆర్థిక స్వావలంబన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇమాంపేట పాఠశాలకు ప్రథమ బహుమతి

విద్యార్థుల్లో సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించాలి
జిల్లా విద్యాధికారి శ్రీనివాసరావు

సూర్యాపేట,మన ప్రజాపక్షం:

విద్యార్థుల్లో సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, వ్యక్తీకరణ నైపుణ్యాలను వెలికితీసేందుకు రోల్‌ప్లే పోటీలు దోహదపడతాయని జిల్లా విద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్‌ప్లే పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, మానసిక శ్రేయస్సు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదల, భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్యం, వ్యక్తుల మధ్య సంబంధాలు, విలువలు, బాధ్యతాయుత పౌరసత్వం, లింగ సమానత్వం, పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి, పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్ఐవీ నివారణ, హింసకు వ్యతిరేకంగా భద్రత, ఇంటర్నెట్, గాడ్జెట్ల సురక్షిత వినియోగం వంటి



అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను నాటకీయ రూపంలో ప్రదర్శించారు. ఆయా అంశాల ద్వారా సమాజంలో నెలకొన్న సమస్యలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, వాటిపై స్పందించే సామర్థ్యం పెరుగుతుందని జిల్లా విద్యాధికారి పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సామాజిక స్పృహ, బాధ్యతాయుత ప్రవర్తన, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇమాంపేట టీజీ మోడల్ స్కూల్ విద్యార్థుల బృందం ప్రథమ బహుమతి సాధించగా, ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ బృందం ద్వితీయ బహుమతి, జలాలపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల బృందం తృతీయ బహుమతి సాధించాయి. విజేతలకు జిల్లా విద్యాధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన ఇమాంపేట పాఠశాల బృందం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.అలాగే పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ సూర్యాపేట, పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ కోదాడ, జడ్పీహెచ్ఎస్ జలాలపురం, ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్, ఏబీసీడీ హైస్కూల్ కోదాడ, జీహెచ్ఎస్, జీజేసీ పాఠశాలల, విద్యార్థినీ, విద్యార్థులు రోల్ ప్లే లో పాల్గొని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఎల్. దేవరాజ్, బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ, జ్యూరీ సభ్యులు అనిల్, శ్రీధర్ పాల్గొన్నారు.

పెద్దపహాడ్ జడ్పీహెచ్ఎస్‌లో ‘సురక్షిత బచ్‌పన్ అభియాన్’ – పోక్సో చట్టంపై అవగాహన సదస్సు





జనగామ, మన ప్రజాపక్షం:జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శంకర శ్రీదేవి ఆదేశానుసారం, గురువారం పెద్దపహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ‘సురక్షిత బచ్‌పన్ అభియాన్’ కార్యక్రమంలో భాగంగా లైంగిక నేరాల నుండి పిల్లల సంరక్షణ చట్టం పోక్సో పై న్యాయ విజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ మంచాల రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు పోక్సో చట్టం పట్ల సమగ్ర అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికల సంరక్షణే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు.బాల్య వివాహాలు చేసుకోవడం, శారీరక సంబంధాలు పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. తెలిసి చేసినా, తెలియక చేసినా పోక్సో చట్టం పరిధిలోని నేరాలకు తీవ్రమైన శిక్షలు ఉంటాయని, కొన్నిసార్లు జీవిత ఖైదు కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ చట్టం కింద బాధితులకు పూర్తి రక్షణ కల్పించడంతో పాటు, విచారణ కోసం ప్రత్యేక కోర్టులను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.విద్యార్థులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన మిత్రులకు తెలియజేయాలని సూచించారు. ఒకవేళ ఇంటా బయటా సమస్య తీవ్రంగా ఉంటే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే బాధితులకు పూర్తి రక్షణ మరియు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. కావున విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉంటూ, చదువుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.మల్లారెడ్డి, పారా లీగల్ వాలంటీర్లు బి.శేఖర్, పి.జితేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లి మంజూరు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు–జనగామ మున్సిపాలిటీ

జనగామ, మన ప్రజాపక్షం:జనగామ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరుతో కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు వచ్చిన వార్తలపై జనగామ మున్సిపాలిటీ తీవ్రంగా స్పందించింది.ఈ వ్యవహారంపై సమగ్ర మరియు పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతుందని మున్సిపాలిటీ స్పష్టం చేసింది.ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు, అక్రమ నగదు లావాదేవీలకు మరియు మధ్యవర్తుల ప్రమేయానికి ఎంతమాత్రం తావులేదని తెలిపింది.?ఈ సందర్భంగా జనగామ పట్టణ ప్రజలకు మున్సిపల్ యంత్రాంగం ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేసింది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని, లబ్ధిదారుల జాబితాలో పేరు చేర్పిస్తామని లేదా ఇల్లు ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ



చెల్లించవద్దని హెచ్చరించింది.డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అటువంటి దళారులు లేదా అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే, వెంటనే జనగామ మున్సిపల్ కార్యాలయంలో గానీ, లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గానీ నేరుగా ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలు దళారులను, మధ్యవర్తులను నమ్మి తమ విలువైన సొమ్మును నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా విచారణ జరిపి, చట్టపరంగా మరియు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరి హక్కు. దాని కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించవద్దు. అక్రమ వసూళ్లను ప్రోత్సహించకుండా, ఏవైనా అనుమానాలు లేదా ఫిర్యాదులు ఉంటే నేరుగా మున్సిపల్ అధికారులను సంప్రదించాలి అని మున్సిపాలిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఫుట్‌బాల్‌లో జనగామ విద్యార్థుల విజయదుందుభి

రాష్ట్ర స్థాయికి ముగ్గురు.. జాతీయ స్థాయికి ఇద్దరు విద్యార్థుల ఎంపిక
ఐదుగురి ప్రతిభతో గురుకులానికి గర్వకారణం
విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం



జనగామ, మన ప్రజాపక్షం:
క్రీడా మైదానంలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ ఫుట్‌బాల్‌లో జనగామ విద్యార్థులు విజయపతాకాన్ని ఎగురవేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఒకే పాఠశాల/కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ప్రతిభ చాటారు. విద్యార్థుల ఈ ఘనత పాఠశాలకే కాకుండా వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచింది. సెప్టెంబర్ 21న టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బి) జనగామ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాల అండర్–14 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎనిమిదో తరగతికి చెందిన మనిత్, జి. ఓంకార్, ఏడో తరగతికి చెందిన బి. అభిలాష్ తమ క్రీడా నైపుణ్యంతో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. వీరు మేడ్చల్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. అదేవిధంగా, ఈ నెల 12న జనగామలో నిర్వహించిన అండర్–17 ఫుట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాల/కళాశాలకు చెందిన ఎం. విక్రమ్ (ఎంపీసీ), కే. దత్తు (10వ తరగతి) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిద్దరూ నవంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నారు. ఒకే విద్యాసంస్థ నుంచి ఐదుగురు విద్యార్థులు ఉన్నత స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల పట్టుదల, నిరంతర సాధన, క్రీడా శిక్షణతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వం పెంపొందుతాయని, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహులు గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్, రవీందర్, స్టాఫ్ ప్రెసిడెంట్ కె.వేణుమాధవ రావు, ఫిజికల్ డైరెక్టర్ ఎ.కిషన్, ఫుట్‌బాల్ కోచ్ బి.లింగ్య, పీఈటీ వేణు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందిలో ఆనందం నెలకొంది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సూర్యాపేట జిల్లా మార్కెట్‌లో రైతుల ఆందోళన

రూ.3 వేలకు పైగా ఆశ చూపి.. రూ.2వేలకు తగ్గింపు
భారీగా ధాన్యం రావడంతో కమిషన్‌దారుల సిండికేట్
మూడు రోజులుగా నిలిచిన కాంటాలు

సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లాలో తీవ్ర రైతులు ఇబ్బందులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్దతు ధర కోసం రైతులు రోడ్డెక్కారు. ధాన్యానికి రూ.3 వేలకు పైగా వరకు ధర ఇస్తామని చెప్పి మార్కెట్‌కు రప్పించిన కమిషన్‌దారులు భారీగా ధాన్యం రావడంతో సిండికేట్‌గా మారి ధర తగ్గించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్వింటకు రూ.1,700 వరకు ధర తగ్గించి, ప్రస్తుతం రూ.2,000, కొంత 2300 మాత్రమే ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరోవైపు వర్షం సాకుతో మూడు రోజులుగా కాంటాలు నిలిచిపోవడంతో ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మార్కెట్ ముందు ఆందోళనకు దిగారు.

రూ.3 వేలకు పైగా ధర ఇస్తామని ఆశచూపించి..
మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని సూర్యాపేట మార్కెట్‌కు తీసుకొచ్చారు. రూ.3 వేల వరకు ధర ఇస్తామని కమిషన్‌దారులు చెప్పడంతో ధాన్యం అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. అయితే మార్కెట్‌కు ధాన్యం భారీగా చేరడంతో కమిషన్‌దారులు సిండి కేటుగా, ఒకటిగా మారి ధర తగ్గించారని ఆరోపిస్తున్నారు. మొదట చెప్పిన ధరకు, ప్రస్తుతం ఇస్తున్న ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.



సిండికేట్‌గా మారి ధర తగ్గింపు..
సూర్యాపేట మార్కెట్ కు ధాన్యం రాక పెరగడంతో కమిషన్‌దారులు సిండికేట్‌గా మారి ధరను తగ్గించారని రైతులు మండిపడుతున్నారు. రూ.3 వేల వరకు ఇస్తామని చెప్పిన వారు.. ఇప్పుడు రూ.2వేల నుండి రూ.2,300కు ధర ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. క్వింటాల్‌కు సుమారు రూ.1,400 వరకు ధర తగ్గించారనే ఆరోపణలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో పోటీ లేకుండా ధరను నిర్ణయిస్తున్నారని, తమకు గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆవేదన చెందుతున్నారు.

మూడు రోజులుగా నిలిచిన కాంటాలు..
వర్షం, కాంటాలు ఆలస్యం కారణంగా మూడు రోజులుగా ధాన్యం కాంటాలు నిలిచిపోయాయి. ఇప్పటికే మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చి రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం మార్కెట్‌లోనే ఉండిపోవడంతో నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు కాంటాలు నిలిచిపోవడం, మరోవైపు ధర తగ్గించడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని అంటున్నారు.


మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్...
ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు మార్కెట్ ముందు ఆందోళన చేపట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ధర చెల్లించాలని, సిండికేట్ గా నిర్ణయించిన ధరను రద్దు చేసి తిరిగి కొనుగోళ్లను వేయాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క రైతుల ఆందోళన నేపథ్యంలో మార్కెట్ కు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్షన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
గురువారం నాడు నాగర్ కర్నూల్ మండలంలోని పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలను బిఎస్ఎఫ్(బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ ఈ పాఠశాలలో సుమారు 113 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులంతా పేద,మధ్యతరగతి, రైతు కూలీల పిల్లలే అని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు మూడు నెలలు దాటిన ఇప్పటికీ ఈ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్షన్ పోస్టును భర్తీ చేయలేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ పోస్ట్ ను భర్తీ చేయలేకపోవడం వలన ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రాథమిక విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా ఈ విద్యార్థులు భవిష్యత్తులో పై చదువులు గ్రూప్ వన్,గ్రూప్ టు వివిధ కాంపిటేటివ్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలంటే, కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులతో పోటీపడే చదవాలంటే నాణ్యమైన విద్య అందించినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. మరియు ఈ పోస్టును భర్తీ చేయలేకపోవడం వలన ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు పని భారం పెరుగుతుందని అన్నారు. గతంలో మెరిట్ లిస్ట్ ఆధారంగా ఒకరిని నియమించడం జరిగింది.తర్వాత వేరొకరిని నియమించి మళ్లీ తీసివేయడం జరిగింది. కాబట్టి పెద్దాపూర్ గ్రామంలో చాలామంది చదువుకొని ఉపాధి లేక ఉన్నారు. కాబట్టి మెరిట్ లిస్ట్ ఆధారంగా పరిశీలన చేసి పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఎంఈఓ మరియు డిఈఓ ఈ సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీరగల రామచందర్, బహుజన కళావేదిక రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీకాంత్, శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించిన జూనియర్ సివిల్ జడ్జి స్పందన


అచ్చంపేట,మన ప్రజాపక్షం:
సురక్షిత్ బచ్పన్ అభియాన్–2026లో భాగంగా గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ సివిల్ జడ్జి స్పందన విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన విధానాలు, చట్టపరమైన హక్కుల గురించి వివరించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన సదుపాయాలు, వారి ఆరోగ్యం, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఆరా తీశారూ.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినులు, అచ్చంపేట ఎస్సై, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

బల్మూరు మండలంలో గ్రాడ్యుయేట్లకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల పిలుపు



బల్మూరు,మనం ప్రజాపక్షం:
త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన గ్రాడ్యుయేట్లు మీ–సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ బల్మూరు మండల నాయకులు అమరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీసీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల బరిలో ఉన్న నేపథ్యంలో, గ్రాడ్యుయేట్ల ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు పాత్ర పోషించాలని అమరేందర్ గౌడ్ సూచించారు.



పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈజిపి,మెప్మా పథకాలపై సమీక్షా సమావేశం

జిల్లా అదనపు కలెక్టర్ బి.దేవ సహాయం

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:

స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. దేవసహాయం అన్నారు.మహిళా సంఘాలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్,లీడ్ బ్యాంక్ మేనేజర్, స్త్రీనిధి మేనేజర్, డీఎంసీ మెప్మా, సిబ్బంది పాల్గొన్నారు. ఆసక్తి గల స్వయంసహాయక సంఘాలు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగాన్ని సంప్రదించాలని తెలిపారు.త్వరలో ప్రతి మున్సిపాలిటీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అధికారులు సూచించారు.



ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ఓపెన్ హౌస్ కార్యక్రమం

జనగామ, మన ప్రజాపక్షం:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జనగామ పట్టణంలోని మాంగల్య ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ‘ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమంలో పోలీస్ వ్యవస్థ వహిస్తున్న పాత్రపై విద్యార్థుల, యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థులకు పోలీస్ శాఖ యొక్క రోజువారీ విధులు, బాధ్యతలు మరియు వివిధ రకాల పనితీరుపై సమగ్రంగా వివరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లను తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది.అలాగే సమాజంలో నేరాల నియంత్రణకు పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరియు నమ్మకం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా అధికారులు నొక్కి చెప్పారు.అనంతరం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుర్వినియోగం, ట్రాఫిక్ నియమాలు మరియు పలు చట్టాలపై విద్యార్థులకు చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతాయుతంగా పాటించాలని పిలుపునిచ్చారు.



40 ఏళ్ల విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం

విద్యుత్ శాఖ ఏఈకి ఘన సన్మానం

చిలుకూరు,మన ప్రజాపక్షం:

చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి గ్రామంలోనికి 40 సంవత్సరాల క్రితం వేసిన 11 కె.వి విద్యుత్ వైర్లు పాతబడిపోయి, గాలి దుమారం, వర్షాలు వచ్చినప్పుడల్లా తెగిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా తరుణంలో నూతన గ్రామ పాలకవర్గం ఈ సమస్యను సర్పంచ్ గుగులోతు లలిత, ఉప సర్పంచ్ ఉద్దండ దుర్గ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు చిలుకూరు విద్యుత్ శాఖ ఏఈ రాంశెట్టి శ్రీనివాస్ ను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించిన ఏఈ శ్రీనివాస్ వైర్లు మారుస్తానని హామీ ఇచ్చి, వెంటనే పాత లైన్ తొలగించి దాని స్థానంలో కొత్త 11 కె.వి వైర్లను వేయించారు. దీంతో 40 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఈ నేపథ్యంలో జెర్రిపోతుల గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఈ రాంశెట్టి శ్రీనివాస్, లైన్ మెన్ ఎల్లం శివ, హెల్పర్ తోడేటి నాగరాజు లను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ సోమిరెడ్డి, అనంతు హనుమంతరావు, మహేష్, రామ్ రెడ్డి, కోటమ్మ, చారి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లే నిర్మాణాలు, గుడిసెల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రెండు పడక గదుల ఇళ్ల మిగిలిన కేటాయింపులకు నవంబర్ 4, 7, 11వ తేదీల్లో లక్కీడ్రా

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, మన ప్రజాపక్షం:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండో దశ లబ్ధిదారుల గుర్తింపు, గుడిసెల సర్వే, క్షేత్రస్థాయి ధ్రువీకరణతో పాటు రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్-1 నిర్మాణాల పురోగతి, ఫేజ్-2 లబ్ధిదారుల గుర్తింపు, గుడిసెల సర్వే, ధ్రువీకరణ ప్రక్రియ, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫేస్ 1 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని, ప్రతి వారం నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి మేరకు పురోగతి సాధించాలని ఆదేశించారు.

రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులకు లక్కీడ్రా

జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుల పురోగతిని కూడా క్షుణ్ణంగా సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,137 ఇళ్లను కేటాయించగా, వెయిటింగ్ లిస్ట్‌లో 236 దరఖాస్తులు ఉన్నాయని, మొత్తం 1,373 ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన వివరాలను పరిశీలించినట్లు తెలిపారు. ఇందులో 299 ఇళ్లను లక్కీ డ్రా ద్వారా కేటాయించగా, మిగిలిన 756 ఇళ్లకు సంబంధించి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలో 174 ఇళ్లు కేటాయింపులకు ఉండగా, వెయిటింగ్ లిస్ట్ 35తో కలిపి మొత్తం 209 ఇళ్లకు సంబంధించి ఇప్పటికే 99 ఇళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన 75 ఇళ్లకు నవంబర్ 4వ తేదీన లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే జనగామ నియోజకవర్గానికి సంబంధించి బచ్చన్నపేట మండలం, ఇటిక్యాలపల్లి గ్రామ పరిధిలో గల మిగిలిన 18 ఇళ్లకు కూడా నవంబర్ 4వ తేదీన లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అదే విధంగా ఘన్‌పూర్ (స్టేషన్) నియోజకవర్గానికి సంబంధించి మిగిలిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులకు నవంబర్ 11వ తేదీన, పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి మిగిలిన ఇళ్ల కేటాయింపులకు నవంబర్ 7వ తేదీన లక్కీ డ్రా చేపట్టనున్నట్లు తెలిపారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన వారికి నిబంధనల ప్రకారం ఇళ్ల కేటాయింపులు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వివిధ దశల పనుల పురోగతిని మండలాల వారీగా లికలెక్టర్‌లి సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్నవి, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ప్రతి వారం నిర్దేశించిన సంఖ్యలో పనులను పూర్తి చేసి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గుడిసెల సర్వే, క్షేత్రస్థాయి ధ్రువీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వే, లబ్ధిదారుల అర్హత నిర్ధారణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి పరిశీలించాలని, సంబంధిత పత్రాలు, ఫొటోలు, ఇతర ఆధారాలను సక్రమంగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు నివసిస్తున్న గృహాల పరిస్థితులను పరిశీలించడంతో పాటు, అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాలు, గత సంవత్సరాల సమాచారాన్ని కూడా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలన్నారు.లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించే సమయంలో సంబంధిత ప్రభుత్వ రికార్డులను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.సర్వే, ధ్రువీకరణ ప్రక్రియలో గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అర్హత నిర్ధారణ, భూమి వివరాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు.

నిరంతర పర్యవేక్షణతో లక్ష్యాలను సాధించాలి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల లక్ష్యాలను సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించుకోవాలని, ప్రతి వారం సాధించిన పురోగతిని సమీక్షించుకోవాలని తెలిపారు.పెండింగ్ పనులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి గృహ నిర్మాణ శాఖ పీడీ బలరామ రావు, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కొడకండ్ల మండలంలో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించొద్దు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





జనగామ ప్రతినిధి, మన ప్రజాపక్షం:

జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారాలు చూపాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొడకండ్ల మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో, గ్రామాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రస్తుత అభివృద్ధి పరిస్థితులు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించారు.

గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కొడకండ్ల మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను గుర్తించి, వాటి పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు

సమావేశంలో పలువురు గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు వివరించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

కూటమి ఓటమి భయంతోనే కుట్ర రాజకీయాలు

ప్రజల్లో కూటమి పాలనపై తీవ్ర అసంతృప్తి

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ధ్వజం

మహమ్మదాపురంలో జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



పొదలకూరు,మన ప్రజాపక్షం:

ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న వ్యతిరేకతను చూసి కూటమి ప్రభుత్వం ఓటమి భయంతో కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదని విమర్శించారు.పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణమ్మతో కలిసి కాకాణి పూజిత ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కాకాణి పూజిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కూటమి నాయకులు ఓట్ల కోసం గ్రామాల్లోకి వెళ్తుంటే ప్రజల నుంచి తీవ్ర నిరసనలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో చీపుర్లు, చెప్పులతో నిరసనలు వ్యక్తమవుతున్నాయని వ్యాఖ్యానించారు.

ప్రజాబలం లేకనే కుట్రలకు తెరతీశారు

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేకనే కూటమి నాయకులు కుట్ర రాజకీయాలకు తెరతీశారని కాకాణి పూజిత ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను గుర్తించిన కూటమి నాయకులు ఎన్నికలకు ముందే చేతులెత్తేసే పరిస్థితికి చేరుకున్నారని ఎద్దేవా చేశారు. అధికార బలంతో ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల తీర్పును మార్చలేరని స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పూజిత పిలుపునిచ్చారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పొదలకూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డితో పాటు మహమ్మదాపురం ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు స్థానిక ఎన్నికల ఫలితాలతో గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కరువు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న
జిల్లా విద్యార్థుల ఫీజులు ప్రభుత్వమే భరించాలి

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్



నాగర్‌కర్నూల్,మన ప్రజాపక్షం:కరువు ప్రభావం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులందరి ఫీజులను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలని లేదా ప్రభుత్వమే పూర్తిగా భరించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలముల ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు వ్యవసాయం, కూలీ పనులపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. రోజువారీ కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో, తమ పిల్లల చదువుల కోసం వేలాది రూపాయల ఫీజులు చెల్లించడం తల్లిదండ్రులకు భారంగా మారిందని పేర్కొన్నారు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా చదువును కొనసాగించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదని అన్నారు. ఫీజులు చెల్లించలేక ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఎటువంటి జాప్యం లేకుండా విడుదల చేయడంతో పాటు, పేద కుటుంబాలపై ఫీజుల భారం పడకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కరువు, ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యార్థుల చదువును కాపాడేందుకు నాగర్‌కర్నూల్ జిల్లాకు ప్రత్యేక విద్యా సహాయ ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ సమస్యపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులందరి ఫీజుల మాఫీ లేదా పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నామని బలముల ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు.

హుజూర్‌నగర్ మున్సిపల్ ఆస్తి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు

హుజూర్ నగర్, మన ప్రజాపక్షం:హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన భూమిని ప్రైవేట్ వ్యక్తుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. మున్సిపల్ ఆస్తి పన్ను రికార్డులను అక్రమంగా సృష్టించి, వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయడంతోపాటు, సమగ్ర విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. హుజూర్‌నగర్‌లో సుమారు 192 చదరపు గజాల స్థలంలో ఉన్న మున్సిపల్ బావి, పక్కనే ఉన్న భూమికి సంబంధించి ఈ వివాదం తలెత్తింది. ఈ స్థలానికి అక్రమంగా మున్సిపల్ ఆస్తి పన్ను మదింపు సృష్టించి, దానిని ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. హుజూర్‌నగర్ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన నివేదికల ఆధారంగా కలెక్టర్ చర్యలకు ఆదేశించారు.

ముగ్గురు అధికారులపై చర్యలు

ఆస్తి రికార్డుల సృష్టి, ధ్రువీకరణ, ప్రాసెసింగ్‌లో పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గతంలో పనిచేసిన అప్పటి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ రెవెన్యూ ఆఫీసర్/రెవెన్యూ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ పై క్రమశిక్షణా చర్యలు చేపట్టనున్నారు. ప్రస్తుతం వారు ఎక్కడ పనిచేస్తున్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అవుట్‌సోర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను తొలగించారు.



రిజిస్ట్రేషన్ రద్దు

వివాదాస్పద స్థలాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. భూమి యాజమాన్యం, విస్తీర్ణం, హద్దులను నిర్ధారించి, రికార్డులను చట్టప్రకారం సరిచేయాలని సూచించారు.

క్రిమినల్ చర్యలకు ఫిర్యాదు

మున్సిపల్ ఆస్తి రికార్డులను మోసపూరితంగా సృష్టించడం, దుర్వినియోగం చేయడం, అక్రమ లావాదేవీలో ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ ఫిర్యాదు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసరించిన విధానంపై సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ద్వారా నివేదిక కోరారు

ఇతర ఆస్తులపైనా విచారణ

సూర్యాపేట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు/రెవెన్యూ) ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టనున్నారు. మున్సిపల్ భూములు, బావులు, రోడ్లు, ప్రజా స్థలాలు, ఇతర ఆస్తులకు సంబంధించి జిల్లాలో ఇలాంటి అక్రమాలు జరిగాయా అనే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు. సంబంధిత అధికారులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై విచారణ జరిపి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, మున్సిపల్ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని, అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పిల్లల స్నేహపూర్వక జిల్లాగా సూర్యాపేట

యూనిసెఫ్‌తో జిల్లా యంత్రాంగం ఒప్పందం
క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ





సూర్యాపేట,మన ప్రజాపక్షం:
సూర్యాపేట జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందడుగు వేస్తున్నది. పిల్లల హక్కుల పరిరక్షణ, వారి స్వేచ్ఛ, అభిరుచులు, ఆలోచనా విధానంపై అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్‌తో జిల్లా యంత్రాంగం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు, విద్యాశాఖ క్లస్టర్, గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పిల్లల హక్కులు, మానసిక వికాసం, వారి ఆలోచనా సరళి, సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అధికారి పిల్లల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలలు తమ హక్కులను, స్వేచ్ఛను పూర్తిస్థాయిలో అనుభవించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లల్లోని నైపుణ్యాలు, అభిరుచులను గుర్తించి, వారు స్వచ్ఛందంగా తమ ప్రతిభను ప్రదర్శించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సూర్యాపేటను ఆదర్శ బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనుష జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉపేంద్ర, వివిధ ప్రాజెక్టుల సీడీపీవోలు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట, మన ప్రజాపక్షం:
నారాయణపేట జిల్లా మద్దూర్, కోస్గి పరిధిలో కొత్తపల్లి, గుండుమల్ నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆయా మండలాల్లో స్థలాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన స్థలాలు, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడం, శాంతిభద్రతల పరిరక్షణను బలోపేతం చేయడం, నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా, ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా స్థలాల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుతో ఆయా గ్రామాలు, పరిసర ప్రాంతాల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, ఫిర్యాదులపై తక్షణ స్పందన, నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఎస్పీతో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య,



సీఐ సైదులు, ఎస్సై లు విజయ్ కుమార్, చంద్ర శేఖర్, ప్రజా ప్రతినిధులు అధికారులు తది తరులు పాల్గొన్నారు.



జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న సమర్పణ..

మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్!

జనగామ, మన ప్రజాపక్షం:
జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చే పేద ప్రజల ఆకలి తీర్చేందుకు జనగామ పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్ అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని పలువురు కొనియాడారు. ?ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన మరియు ఆశయాలకు అనుగుణంగా ముందుకొచ్చి, ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్‌కు ఫౌండేషన్ టీం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ?అలాగే, జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ గతంలో కరోనా వంటి కష్టకాలంలోనూ అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడంతో పాటు, సమయానుకూలంగా అన్నదానాలు నిర్వహిస్తూ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతోందని గుర్తుచేశారు. సమాజ సేవలో భాగస్వాములవుతున్న కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్‌కు అమ్మ ఫౌండేషన్ కుటుంబం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ?ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కొయ్యడ రవి, ఎండి అఫ్రోజ్, బొల్లం కనకరాజు, పిట్టల కృష్ణ, సిద్ధిరాల చందు, కోయాడ విశ్వ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఆకస్మికంగా పాలేన్నారం ఉన్నత పాఠశాల పరిశీలన

పనితీరు బాగుందన్న ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ పందిరి నర్సిరెడ్డి

చిలుకూరు, మన ప్రజాపక్షం:
చిలుకూరు మండలం పాలే అన్నారం గ్రామ ఉన్నత పాఠశాలను జిల్లా ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ పందిరి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణ అంతా కలయదిరుగుతూ పరిసరాల ను పరిశీలించి పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ అకాడమిక్ అంశాలపై సూచనలు చేశారని ప్రధానోపాధ్యాయుడు పిల్లుట్ల వీరస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ మెంబర్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చెర్వుగట్టు గుట్ట అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నార్కట్ పల్లి,మన ప్రజాపక్షం:
ప్రసిద్ధ పుణ్య క్షేత్రం చెర్వుగట్టు గుట్టపై మరియు గ్రామంలో మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో మొత్తం రూ.95 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, రూ.15 లక్షలతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు, అలాగే గుట్టపై రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న బాత్రూం కాంప్లెక్స్ పనులకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ చెర్వుగట్టు క్షేత్రానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సీటు సాధించిన మన్నే లహరికకు హరీశ్‌రావు అభినందనలు

పేద కుటుంబం నుంచి వైద్య విద్యకు ఎంపికైన విద్యార్థినికి సత్కారం

మునిపల్లి, అక్టోబర్ 29, :
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామానికి చెందిన మన్నే లహరిక ఎంబీబీఎస్ సీటు సాధించడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లహరిక హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసిన హరీశ్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల నాయకులు భాస్కర్, సురేష్, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి చుక్కా విలువైనదే.. నీటి వృథాను అరికడదాం, భవిష్యత్తు అవసరాలను కాపాడుకుందాం

ఎల్‌నినో ప్రభావం.. నీటి సంక్షోభంపై అప్రమత్తంగా ఉండాలి!

హైదరాబాద్, అక్టోబర్ 29 :
ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షపాతం హెచ్చుతగ్గులు భూగర్భ జలాలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో నీటి వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే పొదుపు చర్యలు చేపట్టడం అవసరం. తాగునీటిని ఇతర అవసరాలకు వృథా చేయకుండా, అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాహనాలను నేరుగా పైపులతో కడగడం, ఇళ్ల ఆవరణలను నీటితో శుభ్రం చేయడం వంటి అలవాట్లను తగ్గించాలి. బకెట్, మగ్గుతో స్నానం చేయడం, పళ్లు తోముకునేటప్పుడు కుళాయిని మూసివేయడం, కూరగాయలు, పండ్లను గిన్నెలో నీటితో కడగడం వంటి చిన్న మార్పులతో నీటిని ఆదా చేయవచ్చు. వాడిన శుభ్రమైన నీటిని మొక్కలకు పోయడం, ఇల్లు తుడవడం వంటి ఇతర అవసరాలకు తిరిగి ఉపయోగించుకోవాలి. ఇళ్లలో కుళాయిలు, ఫ్లష్ ట్యాంకుల లీకేజీలను వెంటనే సరిచేయాలి. వాషింగ్ మెషీన్‌ను పూర్తి లోడ్ ఉన్నప్పుడే ఉపయోగించడం, మొక్కలకు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో నీరు పోయడం, మొక్కల చుట్టూ మల్చింగ్ చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వ నీటి సరఫరాను బాధ్యతగా వినియోగించుకోవడంతో పాటు వర్షపు నీటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. నీటి పొదుపు ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. నేటి పొదుపే రేపటి నీటి భద్రతకు పునాది.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా రామన్నపేటలో 2కే రన్

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, విద్యార్థులు, యువత

అక్టోబర్ 29, యాదాద్రి

భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం రామన్నపేటలో భారీ 2కే రన్ నిర్వహించారు. ఈ పరుగులో జిల్లా ఎస్పీ స్వయంగా ముందుండి పాల్గొని పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మాట్లాడుతూ..



శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోలీసు శాఖకు-ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీసులకు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అత్యంత కీలకమన్నారు. విద్యార్థులు, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ ఎం. రవి, ఎస్ఐలు జి. సతీష్ (రామన్నపేట), శ్రీకాంత్ రెడ్డి (వలిగొండ), లక్ష్మీనారాయణ (ఆత్మకూరు ఎం), సతీష్ (మోత్కూరు), వెంకట్ రెడ్డి (అడ్డగూడూరు), ఏఎస్ఐ సురేందర్, హెడ్ కానిస్టేబుళ్లు కమలాకర్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు లింగస్వామి, స్వామి నాయక్, ప్రవీణ్, ప్రశాంత్, స్వామి, మధు, కృష్ణమూర్తి, నరసింహ, లావణ్య, కవిత, సైదులు, సైదయ్య తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వీరితో



పాటు వివిధ కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 2ఖ రన్‌ను విజయవంతం చేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు: ఈటల రాజేందర్

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

కీసర, అక్టోబర్ 29 :
తెలంగాణ ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న కాలుష్యంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాల తీర్పులను అమలు చేయడంతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ ఈటల రాజేందర్ చేపట్టిన నాలుగు రోజుల పాదయాత్ర బుధవారం రెండో రోజు కొనసాగింది. అన్నోజిగూడ, ఘట్‌కేసర్, యంనంపేట, ఇస్మాయిల్ ఖాన్‌గూడ, రాంపల్లి, కరీంగూడ, రాంపల్లి దాయారా మీదుగా కీసరకు చేరుకున్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానికులు పాదయాత్రకు స్వాగతం పలికారు. మొత్తం నాలుగు రోజుల్లో సుమారు 60 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించేలా కార్యక్రమాన్ని



రూపొందించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. న్యాయస్థానాల తీర్పులు అమలు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాలుష్యం మధ్య జీవనం సాగించాల్సి వస్తున్న స్థానికుల సమస్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, డంపింగ్ యార్డును తరలించడంతోపాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో రైల్వే వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వంతెన లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యం తగదని అన్నారు. పాదయాత్రలో ఘట్‌కేసర్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డు కాలుష్యం, రైల్వే వంతెన సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

భువనగిరి 6వ వార్డు ఎంఎస్ఎఫ్ కమిటీ ఎన్నిక


ఉన్నత చదువులతోనే బంగారు భవిష్యత్తు వర్గీకరణ ఫలితాలు అందుకోవాలి

ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు అందె సాయి మాదిగ

అక్టోబర్ 29,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఎమ్మార్పీఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షుడు అందె సాయి మాదిగ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని హన్మాన్‌వాడ (6వ వార్డు)లో మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.? ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందె సాయి మాదిగ మాట్లాడుతూ, ముప్పై ఏళ్లకు పైగా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాకారమైందన్నారు. ఈ వర్గీకరణ ఫలితాలను మాదిగ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నూతన కమిటీ ఎన్నిక:
ఎంఎస్ఎఫ్ 6వ వార్డు అధ్యక్షుడిగా పల్లెర్ల ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా వడ్డే దిలీప్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దండు రిత్విక్ మాదిగ, కార్యదర్శిగా దండు తరుణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా దేశపాక మనోజ్ మాదిగ ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిగా పల్లెర్ల విష్ణ్ణుష్ మాదిగ, సంయుక్త



కార్యదర్శిగా దండు నిఖిల్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా దండు ధనలక్ష్మి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మార్పీఎస్ నాయకులు, వార్డు ప్రజలు అభినందించారు.

పోచంపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన డీఐజీ జోయెల్ డేవిస్, ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి పరిశీలన

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి: పోలీస్ ఉన్నతాధికారులు



అక్టోబర్ 29,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, క్రమశిక్షణతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జోన్ డీఐజీ జోయెల్ డేవిస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం వారు పోచంపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విస్తృత తనిఖీలు చేపట్టారు. స్టేషన్‌కు చేరుకున్న ఉన్నతాధికారులకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ జగన్ పోలీస్ సిబ్బందిని అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా డీఐజీ, ఎస్పీలు పోలీస్ స్టేషన్ నిర్వహణ డైరీ, జనరల్ డైరీ, రికార్డులు, సిబ్బంది విధుల పంపకం, వాహనాల నిర్వహణ, కోర్టు సంబంధిత రికార్డులతో పాటు వివిధ కేసులకు సంబంధించిన భద్రపరిచిన సాక్ష్యాధారాల సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిపై ఆరా తీశారు.? ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తును వేగవంతంగా,



పారదర్శకంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా చూడాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ రవి, పోచంపల్లి ఎస్ఐ లైలాతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్ల యజ్ఞ వరాహ స్వామి బ్రహ్మోత్సవాలు..40 మందికి పురస్కారాలు!!


సంస్కృత సాహిత్యంతో యావత్ ప్రపంచాన్ని మెప్పించిన మహాకవి, మందాకినీ కావ్యగానం చేసి ఆ తరంగాలలో ఓలలాడించి అందరి హృదయాలను వశపరచుకున్న మహా మహోపాధ్యాయులు శ్రీభాష్యం విజయసారథి గారు.

సుప్రభాతాలు, సూక్త సాహిత్యం, భారత భారతి, రాసకేలి, సంగీత మాధవం, రోచిష్మతి, ఉదాహరణ సాహిత్యం, ప్రహేళికలు వంటి శతాధిక గ్రంథాలను రచించిన పద్మశ్రీ గ్రహీత. శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి ఎంతోమంది విద్యార్థుల మనసుల్లో నిలిచిపోయిన దేశికోత్తములు.

శుద్ధ భావాలతో, సర్వాగమ సారజ్ఞులై, సర్వశాస్త్రార్థ తత్వ విజ్ఞులై, పరోపకార పారీణులై, నిరంతర జపహోమాది తత్పరులై, అమోఘ వచనులై, శాంతులై, వేద వేదార్థ పారగులై, యోగమార్గానుసంధాయులై, దేవతారాధనా తత్పరులై విలసిల్లిన ఆర్ష గురువులు శ్రీభాష్యం విజయసారథి గారు.

వారు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఉపాసకులు. లోక కళ్యాణార్థం కరీంనగర్ లోని బొమ్మకల్ రోడ్డులో యజ్ఞ వరాహ క్షేత్రాన్ని 40 సంవత్సరాల క్రితం నిర్మించారు. నాటి నుండి నేటి వరకు ఈ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా, వేదోక్తంగా నిర్వహింపబడుతున్నాయి.

ఈ క్షేత్ర ఉత్సవాలను వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహిస్తారు. శ్రీభాష్యం విజయసారథి గారు సనాతన వైదిక ధర్మానికి ఒక శక్తిగా నిలిచారు. మానవునికి నైతిక, మానసిక, ఆధ్యాత్మిక బలాన్ని చేకూర్చే సనాతన భారతీయ ధర్మాన్ని కాపాడటానికి అడుగులు వేసిన ఆచార్యులు. సంస్థానం ద్వారా కులమత వర్గరహిత సమాజ నిర్మాణాన్ని, దైవభక్తి, దేశభక్తి, సమాజానురక్తి, ధర్మాసక్తులను పెంపొందించడానికి ఎన్నో కార్యక్రమాలను రూపకల్పన చేశారు. వాటిని వారి తదనంతరం వారి కుమారులు శ్రీభాష్యం వరప్రసాద్ గారు కొనసాగించడం ఎంతో శ్లాఘనీయం.





క్షేత్ర వైశిష్ట్యం

ఈ క్షేత్రంలో యజ్ఞ వరాహ స్వామితో పాటు రమా సహిత సత్యనారాయణ స్వామి, ఆంజనేయ స్వామి, వాగ్వాదిని మహా సరస్వతి, అమ్మవారి ఆలయం, రత్నగర్భ గణపతి ఆలయాలు దర్శనమిస్తాయి. సర్వవైదిక సంస్థానంలో వేదానికి, ధర్మానికి, సంస్కృత భాషా వ్యాప్తికి పెద్దపీట వేశారు శ్రీభాష్యం గురువుగారు. పుస్తక ప్రచురణలు, ఆడియో క్యాసెట్లు, ప్రవచనాలు, గోష్ఠులను ఏర్పాటు చేయించారు. యజ్ఞ వరాహ క్షేత్రంలో వైదిక కార్యక్రమాలతో పాటు సంగీత, సాహిత్య, నృత్య కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. దేశంలోని అత్యున్నత కళాకారులచే సంగీత కచేరీలు, నర్తకమణులచే ముఖ్య నీరాజన సేవలు సమర్పించారు.

సాహితీ సేవ

సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, ఆధ్యాత్మికవేత్తలకు ధర్మనిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ప్రతి సంవత్సరం పురస్కారాలను అందజేశారు.

యజ్ఞ వరాహ క్షేత్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ రాళ్లబండి కవితా ప్రసాద్ గారి ద్విగుణిత అష్టావధానాన్ని ఏర్పాటు చేసి అందరికీ సాహితీ పరిమళాలను పంచారు. నాటి కార్యక్రమానికి ఆచార్య కోవెల సంపత్ కుమార్, ఆచార్య పేర్వారం జగన్నాథం, ఆచార్య కోవెల సుప్రసన్న, ఆచార్య రవ్వా శ్రీహరి, ఆచార్య కె. కమల, ఆచార్య లక్ష్మణమూర్తి, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ దోర్బల విశ్వనాథ శర్మ, డా. శ్రీరంగాచార్య, డా. కోదండ రామాచార్య వంటి మహామహులు హాజరవడం విశేషం.

సంస్కృత పండితులు, ఆచార్యులు అయిన పుల్లెల శ్రీరామచంద్రుడు, మహామహోపాధ్యాయ నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యుల వారిని ఆహ్వానించి విశిష్ట పురస్కారాలను అందజేశారు. వివిధ రంగాలకు చెందిన 100 మంది ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని 'విశ్వారణి ప్రత్యేక సంచికను ప్రచురించారు. అలాగే రజతోత్సవాల సందర్భంగా పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి గారి రచన 'రాసకేలి'ని నృత్య రూపకంగా ప్రదర్శించారు. సంగీత విద్వాంసులు శ్రీ గుమ్మడి జనార్దన్, శ్రీ కె.బి. శర్మ గార్ల ఆధ్వర్యంలో గురువుగారు రచించిన గీతాలు, సుప్రభాతాలను రికార్డు చేసి ఆడియో సీడీలుగా రూపొందించారు.

క్షేత్రంలో వైదిక కార్యక్రమాలు

శ్రీభాష్యం విజయసారథి గురువుగారి మార్గదర్శకత్వంలో, వేద పండితుల సహకారంతో శ్రీరామ క్రతువులు, భాగవత సప్తాహాలు, కుంకుమార్చనలు, వివిధ ఇష్టలు, హోమాలు, జీర్ణ ఆలయ పునరుద్ధరణలు వంటి అనేక వైదిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

సాంకేతిక సేవ

శ్రీ యజ్ఞ వరాహ క్షేత్ర సేవలను వినియోగించుకోవడానికి, క్షేత్ర వివరాలను తెలుసుకోవడానికి వెబ్ సైట్ ను రూపొందించి అందరికీ అందుబాటులోకి తెచ్చారు శ్రీభాష్యం వరప్రసాద్ గారు. క్షేత్ర కార్యక్రమాలన్నింటినీ వారు ముందుకు తీసుకువెళుతున్నారు.

శ్రీభాష్యం విజయసారథి పురస్కారం


శ్రీభాష్యం విజయసారథి గారు సంస్కృత భాషా సాహిత్యాలలో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాన్ని ప్రవేశపెట్టి, దాని కింద 25 వేల రూపాయల నగదు, శాలువా, పురస్కారం అందించాలని సంకల్పించి ప్రారంభించారు. ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంస్కృత పండితులు, ఉపకులపతులు దాదాపు పది మందికి పైగా ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. గురువుగారి తదనంతరం వారి కుమారులు వరప్రసాద్ గారు ఈ పురస్కారాన్ని కొనసాగిస్తున్నారు.

వేద పండితులకు పురస్కారం

ప్రపంచంలోని విషయాలన్నీ వేదాల్లోనే ఉన్నాయి. వేదమే అన్నింటికి ప్రమాణం. ఆ విశిష్టమైన వేదాన్ని, దాని వివిధ శాఖలను అధ్యయనం చేసి లోకహితం కోసం వినియోగిస్తున్న వారికి ప్రత్యేక పురస్కారాన్ని బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తున్నారు. నాలుగు వేదాలను, వాటి శాఖలను అధ్యయనం చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల ఘనపాఠీలను ఆహ్వానించి శాలువా, జ్ఞాపిక, నగదుతో సత్కరించే సంప్రదాయాన్ని శ్రీభాష్యం గురువుగారు ప్రవేశపెట్టారు. ఇది 25 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ సంవత్సరం ఋగ్వేదంలో జోషి మణికంఠ శర్మ (బాసర), శుక్ల యజుర్వేదంలో అనిరుధ్ కులకర్ణి (హైదరాబాద్), కృష్ణ యజుర్వేదంలో కొమ్మవరపు షణ్ముఖ సిద్ధార్థ అవధాని (గుంటూరు), సామవేదంలో గడియారం భరత్ శర్మ (హైదరాబాద్), అథర్వణ వేదంలో కాశీభట్ల పవన్ కుమార్ శర్మ (భీమవరం) వేద పండిత పురస్కారాలను అందుకున్నారు.

40 సంవత్సరాల బ్రహ్మోత్సవాల సందర్భంగా 40 మందికి పురస్కారాలు

40 సంవత్సరాల బ్రహ్మోత్సవాల సందర్భంగా కవి పండితులు, శాస్త్రకారులు, కళాకారులు, ఆధ్యాత్మికవేత్తలను సత్కరించనున్నారు. వీరిలో భాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. నలిమెల భాస్కర్, కవి పండితులు డా. గంధ్ర లక్ష్మణరావు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ వారాల ఆనంద్, విద్యావేత్త ఇ. సింగం రాజు, పాఠ్యపుస్తక రచయితలు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కథా రచయిత, పరిశోధకులు డా. బి.వి.ఎన్. స్వామి, వ్యాఖ్యాత మాడిశెట్టి గోపాల్ సంప్రదాయ ఆచార్యులు సముద్రాల శతగోపాచార్య, శ్రీమాన్ దాస శేషాచార్యులు, డా. సునంద, డా. అడవాల సుజాత వంటి వివిధ రంగాలకు చెందిన వారు ఉన్నారు.



కె.ఎస్. అనంతాచార్య, కరీంనగర్ - 9441195765

28 ఏళ్లకే క్రికెట్‌కు గుడ్‌బై.. ఇకపై ఐటీ రంగంలో కొత్త బాధ్యతలు

స్పోర్ట్స్ డెస్క్: సాధారణంగా 28 ఏళ్ల వయసు అంటే.. క్రికెట్‌లో యాక్టీవ్‌గాఉంటారు. అంతేకాక పలు రికార్డులను తమ ఖాతాలో వేసుకుంటారు. కొందరు మాత్రం క్రికెట్‌కు వీడ్కోలు చెబుతుంటారు. ఆ కోవాకు చెందిన ఆటగాడే ఐర్లాండ్ లెగ్ స్పిన్నర్ బెన్ వైట్. అతడు 28 ఏళ్ల వయసులోనే ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఇకపై పర్సోనియో అనే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సంస్థ కొత్త బాధ్యతలు చేపట్టనున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు.'ఐర్లాండ్ తరఫున ఆడటం ఎంతో గర్వంగా ఉంది. అలానే మూడు ఫార్మాట్లలో దేశానికి ప్రాతినిధ్యం వహించడం, మూడు టీ20 ప్రపంచకప్‌ల్లో జట్టుతో కలిసి ఉండటం నా జీవితంలో మర్చిపోలేను. క్రికెట్ ద్వారా ఎన్నో జ్ఞాపకాలు, పాఠాలు, జీవితకాల స్నేహాలు లభించాయి' అని తన లింక్డ్‌ఇన్ ఖాతాలో పోస్ట్ చేశాడు.ఇక బెన్ వైట్ క్రికెట్ కెరీర విషయానికి వస్తే... అతడు 2021 జూలైలో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఐర్లాండ్ తరఫున మూడు ఫార్మాట్లలో కలిపి 43 మ్యాచ్‌లు ఆడాడు. గతేడాది డిసెంబర్‌లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. వైట్ ఎక్కువగా టీ20 ఫార్మట్‌లోనే రాణించాడు. 38 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 36 వికెట్లు సాధించాడు. 2021, 2024, 2026 టీ20 ప్రపంచకప్‌ల్లో ఐర్లాండ్ జట్టులో స్థానం సంపాదించాడు. 2023లో రెండు వన్డేలు, మూడు టెస్టులు ఆడాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు అరంగేట్రంలో మూడు వికెట్లు తీసుకున్న అతడు.. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల్లో ఒక్క వికెట్ మాత్రమే తీసి.. ఏకంగా 322 పరుగులు సమర్పించుకున్నాడు.బెన్ వైట్



రిటర్మైంట్‌పై ఐర్లాండ్ ప్రధాన కోచ్ గ్యారీ విల్సన్ స్పందించాడు. 'బెన్ అన్ని ఫార్మాట్లలో ఆడినప్పటికీ, అతడు టీ20 క్రికెట్ ద్వారానే ఎక్కువగా గుర్తింపు సంపాదించాడు. బౌన్స్ రాబట్టగల అతడి సామర్థ్యం, ??గొప్ప వేగంతో బౌలింగ్ చేయడం ప్రత్యర్థులకు సవాలుగా మార్చాయి. మూడు టీ20 ప్రపంచ కప్ జట్లలో చోటు దక్కించుకోవడం అతడి ప్రతిభకు నిదర్శనం' అని విల్సన్ పేర్కొన్నాడు.

SPORTS

గిల్ నుదుటిపై కొత్త పరికరం..
'టెంపుల్'పై క్రీడా ప్రముఖుల ఆసక్తి..



ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కొత్త సాంకేతిక పరికరంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. నవంబర్ 4 నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు సన్నాహకంగా ఆక్లాండ్‌లో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో గిల్ ఏఐ ఆధారిత ఫిట్‌నెస్ ట్రాకింగ్ పరికరం 'టెంపుల్'ను ధరించి కనిపించాడు. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ రూపొందిస్తున్న ఈ పరికరం ప్రస్తుతం మార్కెట్లోకి ఇంకా విడుదల కాలేదు .గిల్ నుదుటిపై, కళ్లకు కొద్దిగా పైన ఉన్న ఈ పరికరం పేరు 'టెంపుల్'. సాధారణంగా చేతికి ధరించే స్మార్ట్ వాచ్‌లు, ఫిట్‌నెస్ బ్యాండ్లు.. గుండె స్పందన, శారీరక శ్రమ వంటి అంశాలను నమోదు చేస్తాయి. అయితే టెంపుల్ పరికరం మెదడుకు రక్తప్రసరణ, నాడీ వ్యవస్థ స్పందనలు, మానసిక ఒత్తిడి స్థాయి వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది. అథ్లెట్లు తీవ్ర శారీరక శ్రమకు గురైనప్పుడు వారి శరీరం, నాడీ వ్యవస్థ ఎలా స్పందిస్తున్నాయో తెలుసుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది.జొమాటో సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ స్థాపించిన టెంపుల్ సంస్థ ఈ పరికరాన్ని అభివృద్ధి చేస్తోంది. గతంలో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఈ పరికరాన్ని ధరించి కనిపించింది. ప్రస్తుతం టెంపుల్ పరికరం సాధారణ వినియోగదారులకు అందుబాటులోకి రాలేదు. దీని ధర, అధికారిక విడుదల తేదీ, పూర్తిస్థాయి సాంకేతిక వివరాలపై స్పష్టత లేదు. కాగా, తమ పరికరానికి ప్రీ-బుకింగ్ ఆర్డర్లు చాలా ఎక్కువగా వస్తున్నాయని తాజాగా గోయల్ తెలిపారు.

ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం..
ముగ్గురు కోచ్‌లకు వీడ్కోలు

స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో పూర్తిస్థాయిలో మార్పులకు శ్రీకారం చుట్టింది. హెడ్ కోచ్ పదవి నుంచి మహేల జయవర్ధనే వైదొలగడంతో .. కీరన్ పొలార్డ్?తో ఆ స్థానం భర్తీ చేసింది. వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ అయిన పొలార్డ్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ముంబై జట్టు మరో సంచలన నిర్ణయం తీసుకుంది. తమ జట్టు బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పారస్ మంబ్రేతో ముంబై తెగదెంపులు చేసుకుంది. వీరిద్దరితో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్కిన్సన్‌ను కూడా తొలగించింది. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ ఎక్స్ వేదికగా అధికారికంగా ఇవాళ(గురువారం) ప్రకటించింది.'లసిత్ మలింగ ముంబై ఇండియన్స్ కుటుంబంలో ఎప్పటికీ అంతర్భాగమే. ఈ ఫ్రాంచైజీ చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు లిఖించుకున్నాడు. ముంబై బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తూ నాలుగు ఐపీఎల్ టైటిల్స్ అందించిన ఘనత మలింగదే. ఆ తర్వాత ఒక మెంటార్‌గా, కోచ్‌గా తన సేవలను అందించి జట్టును విజయవంతంగా నడిపించాడు. ముంబై ఇండియన్స్‌తో అతడి జర్నీ ఒక మధురమైనది. ఈ రోజు అతడు బౌలింగ్‌కోచ్‌గా తన బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు' అని ముంబై ఒక ప్రకటనలో పేర్కొంది.మలింగ రెండేళ్ల క్రితం ముంబై బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. 2024 నుంచి 2026 వరకు వరుసగా మూడు సీజన్ల పాటు సేవలను



అందించాడు. అతడితో మరో బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించిన భారత మాజీ పేసర్ అయిన మంబ్రేకు కూడా ముంబై జట్టుతో ప్రత్యేక అనుబంధం ఉంది. 2011 నుంచి 2017 వరకు ముంబై బౌలింగ్ కోచ్‌గా పనిచేసి.. మళ్లీ 2024 నుండి 2026 వరకు ముంబై ఫ్రాంచైజీలో భాగమయ్యాడు. ఇంగ్లండ్ మాజీ ఫీల్డింగ్ కోచ్ హాప్కిన్సన్ 2025 సీజన్‌కు ముందే ఎంఐ జట్టులోచేరి.. తాజాగా తప్పుకున్నాడు.